విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 18 డిసెంబర్ 2024 పేజీలు : 5 వేల : 5.00

# భూమి లేని పేదలకు రూ. 12 వేలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భూమి లేని పేదలకు రూ.6 వేలు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయించింది.కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబర్ 28న ఈ కార్యక్రమం ప్రారంభించనున్నారు. ఏడాదిలో 2 విడతలుగా అందించే ఈ డబ్బులో తొలి విడతగా రూ.6 వేల మొత్తాన్ని ఆ రోజున లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. తెలంగాణలో దాదాపు 50 లక్షలకు పైగా భూమి లేని కుటుంబాలు ఉండగా వారికి సంవత్సరానికి రూ.12,000 వేలు చొప్పున రెండు విడతల్లో ఇవ్వనున్నారు. దాదాపు 5 గంటలకు పైగా కేబినెట్ సమావేశం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ రైతులకు, వ్యవసాయం కోసం నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు.తెలంగాణ వాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల మంజూరుపై కూడా కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు.. మంత్రివర్గం నిర్ణయించింది. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సుమారు ఐదు గంటలకు పైగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. ఐదు ఆర్డినెన్స్‌లకు ఆమోదం తెలిపినట్టు సమాచారం. ముఖ్యంగా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వటంపై చర్చించిన కేబినెట్.. కీలక నిర్ణయం తీసుకుంది. గతకొంతకాలంగా చెప్తూ వస్తున్నట్టుగానే.. ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతి పండుగకు అన్నదాతల అకౌంట్లలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

## మృత్యువుతో పోరాడుతున్న శ్రీతేజ్ ను పరామర్శించిన

# హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్




సంధ్య థియేటర్ దగ్గర పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సమయంలో జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్(9)ను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పరామర్శించారు.వైద్యులతో మాట్లాడి బాలుడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.13 రోజులుగా కిమ్స్ హాస్పిటల్?లో శ్రీతేజ్ మృత్యువుతో పోరాడుతున్నాడు. శ్రీతేజ్?ను సీపీ ఆనంద్ పరామర్శించిన సమయంలో ఆయన వెంట వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా కూడా ఉన్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యంపై కిమ్స్ వైద్యులను సీపీ, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా అడిగి తెలుసుకున్నారు.పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. రెండు వారాలు గడిస్తే గానీ ఏమీ చెప్పలేమని డాక్టర్లు చెబుతున్నారు. శ్రీతేజ్ ప్రస్తుతం సికింద్రాబాద్ కిమ్స్‌లో మృత్యువుతో పోరాడుతున్నాడు. ఇప్పటి వరకు అల్లు అర్జున్ తన కొడుకును చూసేందుకు రాలేదని, అయితే, హాస్పిటల్ బిల్లులు మాత్రం కడుతున్నారని శ్రీతేజ్ తండ్రి భాస్కర్ తెలిపారు.


# ఎమర్జెన్సీ సేవలన్నింటికీ ఇక డయల్ 112




డయల్ 100, 108, 101'.. రానున్న రోజుల్లో కనుమరుగు కాబోతున్నాయి. వాటి స్థానంలో రాష్ట్రవ్యాప్తంగా 'డయల్112' సేవలు అందుబాటులోకి రానున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు, బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ఇకపై ఒకే నంబర్? వినియోగంలోకి రానున్నది. టీజీ పేరుతో ప్రత్యేక లోగోను కూడా అధికారులు సిద్ధం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలోనే 'డయల్ 112' సేవలను అందుబాటులోకి తేనున్నారు. ఇందుకు సంబంధించి సిటీ పోలీసులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్? కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కేంద్రంగా ఈ సర్వీసెస్ ఆపరేట్ చేయనున్నారు. దీంతో పోలీస్ (100), అంబులెన్స్(108), ఫైర్(101), చైల్డ్ వెల్ఫేర్, విమెన్ సేఫ్టీ సహా అత్యవసర పరిస్థితుల్లో సత్వర సేవలు అందనున్నాయి. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్ తగ్గించేలా..అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు, బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు దేశవ్యాప్తంగా ఒకే ఎమర్జెన్సీ నెంబర్ ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 112 నంబర్?ను గతంలోనే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని డయల్ 100కి వచ్చిన కాల్స్ 112 ద్వారా ఆయా డిపార్ట్‌మెంట్స్‌కు చేరుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 'డయల్ 100' స్థానంలో దీనిని తీసుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎవరైనా డయల్ 100కు ఫోన్ చేస్తే..5 నుంచి 8 నిమిషాల వ్యవధిలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం, స్థానిక పోలీసులు ఘటన స్థలాలకు చేరుకుంటున్నారు. ఐతే కాల్స్ రూటింగ్‌లో కొంత సమయం ఆలస్యం అవుతుండడంతో సమస్యను పరిష్కరించేందుకే ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెస్పాన్స్ సమయం తగ్గించేందుకు డైరెక్ట్‌గా 112 కు కాల్స్ వెళ్లే విధంగా ఏర్పాట్లు చేసింది.అవగాహన వచ్చేంత వరకు 'డయల్ 100'...'డయల్ 112'పై ప్రజల్లో అవగాహన వచ్చేంత వరకు 'డయల్ 100' అందుబాటులో ఉంటుందని పోలీసు శాఖ వెల్లడించింది. అప్పటికి వరకు 112తో పాటు డయల్ 100కి వచ్చే ఫోన్ కాల్స్ ఆటోమేటిక్‌గా 112కి ట్రాన్స్‌ఫర్ అవుతుంటాయి. సోషల్ మీడియా, పోలీస్ స్టేషన్స్, సిటీలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా ప్రచారం చేయనున్నారు. సామాన్యులకు అవగాహన కలిగేందుకు పోలీస్ వాహనాలు,ఫైర్ సర్వీసెస్ సహా ఎమర్జెన్సీ సర్వీసులు అందించే డిపార్ట్‌మెంట్స్ వెహికల్స్‌పై 'డయల్?112' స్టిక్కర్లను అంటించనున్నారు.

# విద్యార్థిని కరిచిన ఎలుక

## చచ్చు పడిపోయిన కాలు, చెయ్యి





ఖమ్మం దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ గురుకులంలో దారుణం చోటుచేసు కుంది.గత ఫిబ్రవరిలో పదవ తరగతి చదువుతున్న సమయంలో విద్యార్థిని భవానీ కీర్తిని ఎలుక కరిచింది. ఎలుక కరిచిన తరువాత బాధిత విద్యార్థిని కాలు, చెయ్యి చచ్చుపడిపోయిన దశలో హాస్పటల్లో చికిత్స పొందుతోంది.ఈ విషయంపై గురుకుల స్కూల్ ఆర్ సీవో మాట్లాడుతూ.. ఎలుక కరిచినట్లు విద్యార్థిని తమ దృష్టికి తెచ్చాక.. రాబిస్ వ్యాక్సిన్ వేయించిన్నట్లు తెలిపారు. గతంలో నాలు గుసార్లు ఎలుకలు తన బిడ్డను కరిచాయి అని విద్యార్థిని తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. చూశారుగా.. ఎలుకలు కూడా ప్రమాదమే. ఇంట్లో చిన్నపిల్లలు కనుక ఉంటే ఎలుకల పట్ల అప్రమత్తంగా ఉండండి.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# నారాయణ స్కూల్ లో విషాదం

## 7వ తరగతి విద్యార్థి ఆత్మహత్య



నారాయణ స్కూల్ లో మరో విషాదం చోటు చేసుకుంది. నారాయణ స్కూల్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటన హైదరాబాద్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ స్కూల్ హాస్టల్ లో 7వ తరగతి చదువుతున్న లోహిత్ సూసైడ్ చేసుకున్నాడు. ఉరి వేసుకుని చనిపోయాడు లోహిత్.అర్ధరాత్రి అందరూ పడుకున్న సమయంలోనే నారాయణ స్కూల్ హాస్టల్ లో 7వ తరగతి చదువుతున్న లోహిత్ సూసైడ్ చేసుకున్నాడు. ఇక ఈ విషయం తెలియగానే.. రంగంలోకి దిగారు పోలీసులు. దీనిపై కేసు నమోదు చేసుకుని.. దర్యాప్తు చేస్తున్నారు. అటు నారాయణ స్కూల్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఇక ఈ సంఘటన పై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## నాయకులగూడెం గ్రామం మండే పెద్దఅనంతరామయ్య భార్య మండే సోంబాయమ్మ మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 17 (మన వార్తా ప్రతినిధి)**
నాయకులగూడెం గ్రామ వాస్తవ్యుడు మండే పెద్ద అనంతరామయ్య భార్య మండే సోంబయమ్మ స్వర్గస్తులైనరని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి గ్రామ పెద్దలు బత్తుల వీరయ్య బిట్టురమేష్ కోమారి య లకొండయ్య దండు నాగేశ్వరరావు బాలు రామయ్య బాలు శేషగిరి వడుగు నరసింహారావు కోమారి రవీందర్ మండే నరసింహారావు మండే శ్రీను తదితరులు పాల్గొని పార్దేవదేహానికి నివాళులర్పించడం జరిగింది.

## ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో పర్యటన



**డిసెంబర్17బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలం(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**
ఈరోజు పరకాల మండలం మల్లక్కపేట సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ గారితో మాట్లాడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ ,మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, మండల నాయకుడు హేమంత్, పరకాల పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ, యశ్వంత్, బొచ్చు క్రాంతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ పాలన తుపాకీ రాముని మాటలు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**డిసెంబర్ 17 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ హెడ్మా సత్యం ఆధ్వర్యంలో లగచర్లలో అమాయక గిరిజన రైతులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని,అరెస్టు చేసిన రైతులను బేషరతుగా విడుదల చేయాలని కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ హెడ్మాసత్యం మహబూబ్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్.హెడ్మాసత్యంమాట్లాడుతూకేంద్ర పార్టీ పిలుపు మేరకు ప్రజా పాలన పేరుతో ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తున్న కాంగ్రెస్ తుగ్లక్ పాలనకు నిరసనగా 'ఆ బాబా సాహెబ్ అంబేద్కర్ కరుడే 'మనకు దిక్కు అంటూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని పాలనపై దృష్టి సారించాలన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, రాజ్యాంగాన్ని రక్షించండి అంటూ మాటలు చెబుతుంటారని..అప్రజా స్వామీకంగా రైతులపై పెట్టిన కేసులు ఏమిటని ఎడ్మ సత్యం ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై ఇష్టానుసారంగా కేసులు పెడుతుందని,ఇదెక్కడి ప్రజాస్వామ్యం అన్నారు.6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేసే వరకు ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లను అరెస్టు చేయాలని కుట్రలు ఢిల్లీ కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లను అరెస్టు చేయాలని కుట్రలు చేస్తుందని అరెస్టులకు భయపడేది లేదని.. అరెస్టులు జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని దానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు బయట ఉంటే అటు అసెంబ్లీలో, ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తూ ఉంటారని జైలుకు పంపేందుకు కాంగ్రెస్ నాయకత్వం కుట్రలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పోయిందని ఇప్పటికే ఆ పార్టీని ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ఈకార్యక్రమంలోమాజీ చైర్మన్ శ్రీశైలం.వైస్ చైర్మన్ షాహేద్. తలసాని జనార్దన్ రెడ్డి. వేపూరు గోవర్ధన్. విజయ్.మనోహర్ రెడ్డి.కౌన్సిలర్లు సూర్య ప్రకాష్. భోజిరెడ్డి. బావట్ల మధు. తాహెర్ అలీ. నూనె శీను. సైదులు గౌడ్. జిల్లెల్ల మాజీ సర్పంచ్ జంగయ్య.పాండు గౌడ్. జనతా ఖాదర్. నాగేష్.రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన రాజిరెడ్డికి సన్మానం



**సైదాపూర్ డిసెంబర్ 17(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
టీయూడబ్ల్యూజే (ఐజేయు) కరీంనగర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సారబుడ్ల రాజిరెడ్డిని సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో సైదాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బండారు గట్టయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల నివేశ స్థలాలు హెల్త్ కార్డులు జర్నలిస్టుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికల్లో గెలుపొందిన సారబుట్ల రాజిరెడ్డికి స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అనగోని తిరుపతి, ఉ పాధ్యక్షులు నమిండ్ల రాజేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్, మొలుగూరి తిరుపతి, కోశాధికారి దోనికెన వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు రాజబాబు, తలారి విష్ణు, సంఘాల వినయ్ కుమార్, రుద్రారపు సంతోష్, బొద్దుల తిరుపతి, కొరిమి రాజ్ కుమార్, రఫీ, వైష్ణవ్, అనపురం రమేష్, కాసరాజు శ్రీనివాస్, మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకుల

**సైదాపూర్ డిసెంబర్:17( మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో మంగళవారం రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య మాట్లాడుతూ లఘు చర్ల రైతులపై అక్రమ కేసు పెట్టి రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం రైతులను నిర్బంధించి చేతులకు బేడీలు వేసి న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటే ఇదేనా అని , కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడమా, దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతులకు బేడీలు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతోందని, ఇది ప్రజా పాలనన లేదా రాక్షస పాలనన అని ఆయన దుయ్యబట్టారు . ఎలక్షన్ లో ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టాలని 100 రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు చెయ్యకపోవడం సిగ్గుచేటని ఆయన తెలిపారు .కల్యాణ లక్ష్మి కి తులం బంగారం ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ఇవ్వలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య. మాజీ ఎంపిటిసి తొంట ఓదెలు, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బదిపడిగా రవీందర్ రెడ్డి,పైడిపల్లి రవీందర్ గౌడ్ ,శంకర్ నాయక్, పూనం కొమరయ్య, తోడేటి అశోక్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కరా రైతులపై పాశవికంగా దాడులకు పాల్పడుతూ బేడీలు వేసిన ఈ ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించు



**–బిఆర్ఎస్ శ్రేణులు....**
**కుత్బుల్లాపూర్,డిసెంబర్,17,(మన వార్త)**
లగచర్ల రైతులపై ప్రభుత్వం నిరంకుశంగా, పాశవికంగా థర్డ్ డిగ్రీని ప్రయోగిస్తూ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తెలంగాణ ప్రభుత్వానికి సబ్బుద్దిని ప్రసాదించమని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత పాలకుల హయాంలో బీడు భూములుగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బధు, రైతు బీమా వంటి పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి కోటిన్నర టన్నుల దిగుబడిని సృష్టించిన మహనీయులు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే.... తమ అనుభవ రాహిత్యం, అవగాహన లేమితో పండుగగా ఉన్న వ్యవసాయాన్ని దండగ మార్చిన ఘనత నేటి పాలకుల దన్నారు.126 డివిజన్ జగద్గిరిగుట్ట బస్టాప్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంబిపూర్ రాజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద ఆదేశాల మేరకు కొడంగల్ లగచర్లలో రైతులపై అక్రమ కేసులు మరియు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన నయవంచన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు నిరసనగా జగద్గిరిగుట్ట బస్టాప్ లో కార్పొరేటర్ కొలుకుల జగన్ , బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రుద్ర అశోక్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం సమర్పించి కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధి కలుగజేయాలని వెంటనే రైతులపై కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారయ్య , శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, యూత్ నాయకులు జైహింద్ సీనియర్ నాయకులు పాపుల్ గౌడ్, శశిధర్, సాజిద్, విఠల్, హనుమంతు, అజమ్, ప్రభాకర్, అంజయ్య, సంతోష్, ముంతాజ్ అలి, రవీందర్, గణేష్, పరుష రామ్, పాషా, చంద్రశేఖర్, నాగరాజు, గిరి, రామరాజు, సాయిలు, ఖాయుమ్, తదితరులు పాల్గొనడం జరిగింది.131– కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రామకృష్ణ నగర్ చౌరస్తా లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కెఎం గౌరీష్ ఆధ్వర్యంలో వినతి పత్రాలను సమర్పించుడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్ చారి , రాములు , జగదీష్ గౌడ్ , అరుణ , దుర్గరెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనాథ్, రమణ, బాబు, వెంకటేష్, రాజు, ఆంజనేయులు, అజయ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, కుంతి నాగరాజు, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, నాయకులు కొర్వి రాము, ఈ.శ్రీనివాస్, వేణు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, గణేష్, శ్రీధర్, రాజు, రాజ్ కుమార్, కుంట్ల నందు, కోటేశ్, కుమార్, ప్రభాకర్, దార మహేష్, ఆకుల భాస్కర్, బాలయ్య, ప్రణీత్, ప్రశాంత్, నాగరాజు, పింటు, మరియు నాయకులు దళిత, గిరిజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**–కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి..**
**కుత్బుల్లాపూర్,డిసెంబర్,17,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల లిజయశంకర్ నగర్ ఇందిరా ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలోముఖ్యఅతిథిగా పాల్గొన్న,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ఈ క్రిస్మస్ మీ జీవితంలో సంతోషాన్ని నింపాలని, మీ ఇంట ఆనందపు కాంతులు వెధజల్లాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినదిలి . క్రిస్టియన్ సోదరులు క్రైస్తవ ప్రార్థనలతో ఆశీర్వదించారులి. ఈ కార్యక్రమంలో జయశంకర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, చిత్తరామ దేవి నగర్ ఉపాధ్యక్షులు వెంకట్ స్వామి, కాంగ్రెస్ నాయకులు మార్లింగా , పవన్ , అన్వర్ మరియు కాలనీవాసులు , నాయకులు , క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు సన్మానం మరియు ఉద్యమకారులకు ప్రశంస పత్రాలు



**భద్రాది కొత్తగూడెంజిల్లా డిసెంబర్ 17 (మనవార్త ప్రతినిధి )**కొత్తగూడెం డిసెంబర్ 17: 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు డా.చీమల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి కేజీఎస్ మాథ్యూన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకుహొ సన్మాన కార్యక్రమాన్ని కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద ఘనంగా నిర్వహించారు.కేజీఎస్ మాథ్యూన్ ఉద్యమకారులను పూలమాల,శాలువాతో ఘనంగాహొసన్మానించి ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1969 నుంచి ప్రత్యక్షంగా ఉద్యమంలో ఉన్నానని, పోరాటాల ఫలితమే తెలంగాణ సాధించామని తెలిపారు. తొలి దశ, మలిదశ ఉద్యమకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లామని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు అన్నారు. ముఖ్యంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని,25 వేల పెన్షన్, రైలు బస్సు సర్వీస్ లలో 50% రాయితీని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 21న హైదరాబాద్ సుందరయ్య భవన్లో సభ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సభకు ఉద్యమకారులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, బ్రహ్మయ్య , శైలేందర్, కొమరయ్య, పి.రామచందర్, జి.లక్ష్మీనారాయణ, ఏ.రాజయ్య, అప్పల రామస్వామి, రఘు రాములు, సర్వోత్తమరావు తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న భక్తులకు నూతన బస్సులు కేటాయించండి..



**–ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**
**వేములవాడ, డిసెంబర్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానానికి సుదూర ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో రాజన్న దర్శించుకోవడానికి భక్తులు వస్తారు కావున భక్తుల సౌకర్యార్థం నూతనంగా వేములవాడ డిపోకు బస్సులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.సిరిసిల్ల, కోరుట్ల, జగిత్యాల డిపో నుండి నిత్యం వచ్చే బస్సులతో పాటు అదనంగా నూతనంగా బస్సుల సంఖ్యను పెంచాలని, కోరుట్ల నుండి వేములవాడ పట్టణానికి చివరి బస్సు సమయం,హైదారాబాద్ నుండి వచ్చే బస్సు సమయం కూడా పెంచాలని కోరారు. దీనిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్నను దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్యను,శివరాత్రి రద్దీ సమయంలో బస్సుల సంఖ్యను పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు.. అలాగే కొండగట్టు, వేములవాడ, ధర్మపురి ఆలయాలను కలుపుతూ బస్సుల ఇంటర్ లింకు ప్రక్రియ చేపడతామని తెలిపారు.

## సోంపల్లిలో ప్రత్యేక ఉప కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామసభ



**(బూర్గంపాడు /మనవార్త, 17, డిసెంబర్, 24)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి పంచాయతీలో ప్రత్యేక ఉపకలెక్టర్ భూసేకరణ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పాల్వంచ కార్యాలయం జె.కార్తీక్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. భూసేకరణ అంశంపై సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ప్యాకేజీ నెంబర్ ఒకటి,కాలువ నిర్మాణం గురించి పీసా చట్టం సెక్షన్ నాలుగు, పీసాకమిటీ అనుమతి తీసుకొనుట కొరకు గ్రామసభ నిర్వహించారు. అనంతరం సోంపల్లి గ్రామపంచాయతీ ప్రజలతో సభలోమాట్లాడారు. కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులు ఆందోళన చెందకుండా ప్రతి రైతుకు పట్టా పాస్ బుక్ ఉన్న,లేకపోయినా ప్రభుత్వ భూమి అయినా ,ఫారెస్ట్ భూమీ అయినా , సర్వే నంబర్ల ప్రకారం నష్ట పరిహారం చెల్లిస్తామని హామీఇచ్చారు. ఈ యొక్క కాల్వ నిర్మాణంతో బూర్గంపాడు మండలంలోని ఇరవెండి, కృష్ణసాగర్, నాగినేనిప్రోల్, బూర్గంపాడు మొరంపల్లిబంజర,సోంపల్లి, పినపాకపట్టినగర్ మరియు నకిరిపేట గ్రామాలలో మరికొన్ని బీడు భూములు సాగులోకి రానున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి




**హనుమకొండ జిల్లా డిసెంబర్17(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: క్రీడలలో రాణించేలా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.మంగళవారం హనుమకొండ జేఎన్ఎస్ లో చీఫ్ మినిస్టర్స్ కప్ -2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో వివిధ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారులు, క్రీడలలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర బడ్జెట్లో రూ.375 కోట్లను కేటాయించారని పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు అనేవి సహజమని అన్నారు. క్రీడల్లో పాల్గొని స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభతో హనుమకొండ జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. వరంగల్ జిల్లాతోనూ పోటీపడాలన్నారు.వివిధ క్రీడల్లో క్రీడాకారులు రాణించి హనుమకొండ జిల్లా పేరును తెలంగాణ రాష్ట్రంలో మార్మోగేలా తీసుకురావా లన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాగా క్రీడాకారులను మేయర్ తదితరులు పరిచయం చేస్తున్నారు.హ్యాండ్ బాల్ ఆడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను మేయర్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రేపాక పంచాయతీ కార్యదర్శి పై ఎంపిడిఓకు పిర్యాదు



**ఇల్లంతకుంట డిసెంబర్: 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి పై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గ్రామ యువకుడు పోతుగంటి రవి మంగళవారం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపాక గ్రామ పంచాయతీలో స్టేట్ ఫైనాన్స్,సెంట్రల్ ఫైనాన్స్,జనరల్ ఫండ్స్ డబ్బులను తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుందని అన్నారు.ప్రజల వద్ద బిల్లులు వసూలు చేసి ట్రెజరీలో జమ చేయకుండా తన స్వంత పనులకు వాడుకుందని ఆరోపించారు.గ్రామ పంచాయతీకి సంబంధించిన టివి,రెండు చెత్త వెహికల్స్ సైతం ఎక్కడ?అన్నారు.ఇప్పటికైనా అధికారులు పారదర్శకంగా విచారణ చేసి కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 17)** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల రిటర్న్ అధికారి కడగించి రమేష్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ బూత్ కమిటీలను 20వ తారీకు వరకు పూర్తి చేయాలని బూత్ అధ్యక్షులు పార్టీకి పట్టుకొమ్మ లాంటివని అన్నారు.బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ జిల్లా ప్రముఖు జాన్నే మొగిలి,జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, సీనియర్ నాయకులు వనం దేవరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బాసని నవీన్, మేకల సుమన్, కోమటి రాజశేఖర్,కదారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 17)** శాయంపేట మండల కేంద్రం నుండి ఆత్మకూరుకు వెళ్లే ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైనేజీ కాలువ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువ నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు.డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శాయంపేట స్థానిక సమస్యల పై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. రోడ్డు నిర్మించి, సంవత్సరం గడిచినా పాలకులు, అధికారులకు డ్రైనేజీలు నిర్మించాలనే ఆలోచన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇళ్లలో నుండి వచ్చే వ్యర్థపు, మురికి నీరు రోడ్డుపైనే ప్రవహించడం వల్ల దోమలు, ఈగలు ఇండ్లలోకి రావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.అపరిశుభ్రతకు అడ్రస్ గా మారిండం. నిత్యం రోడ్డుపై నీరు వెళ్తుండడంతో పాకురు ఏర్పడి, ద్విచక్రవాహనాలు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు.వర్షాకాలం వస్తే . ఇళ్లలోకి నీరు చేరడం, ఇళ్ల ముందు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. సమస్యను పై స్పందించి డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు.కాలనీ వాసులకు కనీసం తాగు నీరు లేకపోవడం దౌర్భాగ్యమని ,అసలు ఈ ప్రాంతానికి మిషన్ భగీరథ లైన్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ, చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లెబోయిన అభి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీలో శాయంపేట మండలానికి పెద్ద పీట

**శాయంపేట మన వార్త (డిసెంబర్ 17)**:తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం (టీఆర్ పీఎస్ ) రాష్ట్ర కమిటీలో శాయంపేట మండలానికి పెద్ద పీట దక్కింది.మంగళవారం హైదరాబాద్ హరిహర కళాభవన్ లో అధ్యక్షుడిగా వల్లకటి రాజకుమార్ తోపాటు తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్ష, కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది.శాయంపేట మండలానికి చెందిన సీనియర్ నాయకులు బాసాని చంద్రప్రకాశ్ రాష్ట్ర పద్మశాలి భవన నిర్మాణ ఇన్చార్జిగా నియమతులయ్యారు.అలాగే శాయంపేట మండల కేంద్రానికి చెందిన కందగట్ల రవీందర్, పెద్దకోడెపాక గ్రామానికి చెందిన వావిలాల వేణుగోపాల్,గట్లకానిపర్తికి చెందిన గుర్రం అశోక్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీలుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రాష్ట్ర స్థాయి పదవులు రావడానికి కృషి చేసిన టీఆర్ పీఎస్ స్టేట్ ప్రెసిడెంట్ వల్లకటి రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు చందా మల్లయ్య, బాసాని చంద్రప్రకాశ్ తదితరులకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు.ఈ సందర్భంగా వారికి పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈతల పోటీలలో సైదాపూర్ మండలానికి చెందిన విద్యార్థి ప్రథమ బహుమతి సంపాదించారు



**సైదాపూర్ :- డిసెంబర్ 17 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి )** మంగళవారం రోజు కరీంనగర్లో నిర్వహించిన సీఎం కప్పు 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ ఈతల పోటీలు సైదాపూర్ మండలం వెన్కేపల్లి గ్రామానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న దొంత అంకిత్ కరీంనగర్ జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అంకిత్ ను పాఠశాల ఉపాధ్యాయులు , క్రీడా ఉపాధ్యాయులు అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం...



**ఇల్లంతకుంట డిసెంబర్: 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం బి.ఆర్.ఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ అయన సోదరులు ఫార్మా సిటీ పేర్లతో లగచర్ల గిరిజన రైతుల భూములు అక్రమంగా లాక్కునే ప్రయత్నం చేయగా భూములు ఇవ్వమని తిరస్కరించిన రైతుల మీద అక్రమ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో నిర్బంధించి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని నెలరోజులుగా జైల్లో పెట్టి వాళ్ల కుటుంబాలను వేదిస్తున్నారని అన్నారు.ఆ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మీద కూడా అక్రమ కేసు పెట్టి నెల రోజులుగా ఆయనను జైల్లో ఉంచి వేదిస్తున్నారని తక్షణమే బేషరతుగా వారిని వదిలిపెట్టాలి అని డిమాండ్ చేసారు.ప్రభుత్వం తీరుకు నిరసనగా కేటీఆర్ ఆదేశాల మేరకు అంబేద్కర్ గారికి వినతిపత్రం ఇచ్చి సీఎం రేవంత్ కి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరాం అని తెలిపినారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,సెస్ డైరెక్టర్ మలుగారి రవీందర్ రెడ్డి,చెరుకుపల్లి రాజిరెడ్డి,కెవిఎన్ రెడ్డి,ఉడుతల వెంకన్న,బిళ్ళవేణి పర్శరాము,ఒగ్గ నర్సయ్య,సూర్య,సాదుల్,పర్శరాము,అనిల్,ఎంద్ర చందన్,కేశవేణి శ్రీనివాస్,ఎండి సలీం,రఘు,జీ తిరుపతి రెడ్డి,చేరాల ప్రభాకర్,కాసుపాక రాములు,ఓర్పుల రాములు,పత్రి అంజన్న,ఎండీ సమీర్, డి మధు,మహంకాళి బాబు,ప్రేమ్,డి మహేష్,బోయిని రమేష్,పండుగ భాస్కర్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకేట్ సద్గుణ రెడ్డి పై కవిత్వం రాసి తన అభిమానాన్ని చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ డిసెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ హైకోర్టు న్యాయవాది సద్గుణ రెడ్డి పై గత మూడు సంవత్సరాల ముందే కవిత్వం రాసి కొన్ని అనివారీ కారణాల వల్ల అక్క కి వీలు కాలేకపోవడంతో మంగళవారం రోజున వేములవాడ రాజన్న అనుగ్రహంతో కలవడం జరిగింది.తదనంతరం సద్గుణ రెడ్డి పై కవిత్వం రాసి గిఫ్ట్ హైకోర్టు లో బహుమతి ఇచ్చి వేములవాడ రాజన్న పట్టు వస్త్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం ఇచ్చి తన గొప్ప అభిమానాన్ని చాటుకున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్ సద్గుణ రెడ్డి అక్క ఇంక మంచి స్థాయిలో ఉండాలని ఆ వేములవాడ రాజారాజేశ్వర స్వామి నీ వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. వికలాంగుడు ఓదెల నరేష్.

## గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం...



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 17)** జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ పి, సునీల్ తెలిపారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సునీల్ మాట్లాడుతూ పశువులు ఎదకొచ్చినప్పుడు లింగ నిర్ధారణీత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వల్ల మేలు జాతి ఆడద దూడలు వృద్ధి చెందుతాయని తెలిపారు. గర్భధారణ చూడి పరీక్షలు చేయించుకోవాలని, దూడల్లో నట్టల నివారణ మందులు తాగించడం వల్ల మరణాలు తక్కువగా ఉంటాయని అన్నారు. అదేవిధంగా రైతులు గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాల్ మిత్రులు కళ్లెపు సుదర్శన్, రంజిత్, సుమన్, మధుకర్, గోపు సతీష్, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి పోలీస్ స్టేషన్లో "పోలీస్ అక్క" పేరుతో మహిళ కానిస్టేబుల్




**-ఎస్పీ అఖిల్ మహాజన్..**


**ఇల్లంతకుంట డిసెంబర్: 17 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీస్ అక్క పేరుతో మహిళా కానిస్టేబుల్ ను ఎన్నిక చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక కల్యాణ మండపంలో జిల్లా షీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ అక్క కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించిమాట్లాడారు.జిల్లాలో మహిళా రక్షణకు ప్రథమ బాధ్యతగా తీసుకుంటూ మహిళ రక్షణయే దెయ్యంగా జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు చేపట్టడంజరుగుతుందనిఅన్నారు.పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన వారు షీ టీమ్ కి సహాయకంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పాఠశాలలు,కళాశాలలను సందర్శిస్తూ విద్యార్థులకు పోక్సో యాక్ట్, సెక్సువల్ హార్స్మెంట్,ఈవ్ టీసింగ్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్,మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటుగా విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారు సంప్రదించే విధంగా షీ టీమ్,డయల్ 100, పోలీస్ అక్క నంబర్లు ఆయా పాఠశాలల్లో,కళాశాలల్లో ఏర్పాటు చేయాలన్నారు.పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన వారు సిరిసిల్ల టౌన్ సరస్వతి, తంగళ్లపల్లి,సుజాత,ముస్తాబాద్ మంజుల,ఇల్లంతకుంట ప్రవళిక,ఎల్లారెడ్డి పేట్ రోజ,గంబీరావుపేట శిరీష,వీర్నపల్లి స్వప్న,వేములవాడ లత,బోయిని పల్లి పింకాల యాదవ్,చందుర్తి శ్రీ వెన్నెల,కోనరావుపేట సంధ్య,రుద్రంగి అమల పోలీస్ అక్క గా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిఐ కృష్ణ, ట్రైని ఎస్సై వీనిత,షీటీం ఏఎస్ఐ ప్రమీల,షీ టీమ్ సిబ్బంది,పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన మహిళ కానిస్టేబుల్,విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను ఎత్తివేసి విడుదల చేయాలి



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 17)** లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించిన విధానాలకు నిరసనగా శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెళ్ల వీరయ్య,మండల పార్టీ నాయకులు కుతాటి రమేష్, బిఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు నమితబాజీ అశోక్, అర్జల ఆది రెడ్డి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గుర్తించేలా పనిచేస్తున్న ఒక సామాన్య వికలాంగుడు ఓదెల నరేష్



**-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రోడ్ గణేష్ టెంపుల్ లో అరటిపండ్ల పంపిణీ చేసిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఒక నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్...**

**వేములవాడ డిసెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ మంగళవారం రోజున సికింద్రాబాద్ స్టేషన్ రోడ్ లో గణేష్ టెంపుల్ లో దాదాపు 50 మందికి అరటిపండ్ల పంపిణీ చేసిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు కానీ ఇంతవరకు ఈ వికలాంగుడిని గురించి ఎటువంటి ఉద్యోగం రాలేదు 2016 నుండి అనేక రకాల సేవ కార్యక్రమాలు చేస్తున్నాడు కరోనా టైం లో కూడా చాలా సేవ కార్యక్రమలు చేసాడు.తన కుటుంబం చాలాసార్లు రోడ్డుపాలైన సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నాడు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుడిని గుర్తించి చిన్నపాటి ఉద్యోగం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్.

## సలార్ పూర్ లో సేవాలాల్, జగదాంబ ఆలయానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 40 వేల విరాళం



**డిసెంబర్ 17 మన వార్త ప్రతినిధి**
కడ్తాల్ మండలంలోని సలార్ పూర్ గ్రామంలో సేవాలాల్, జగదాంబ ఆలయానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 40,000 విరాళాన్ని అందించింది. ఆలయ ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం కోసం బోర్ మోటార్, పంప్ సెట్ లను ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని ట్రస్ట్ మంచినీటి సౌకర్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించింది. దైవభక్తితో ఏ పని చేసినా అందులో విజయం సాధిస్తామని ట్రస్ట్ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలీ పంతు మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్ సాయిలు నాయకులు బాబా ప్రకాష్ పకీర చందు జగన్ గోపాల్ మల్లేష్ రాజు దసరు హైదర్ శ్రీశైలం శ్రీను రాములు హైదర్ జేమ్లా రవి కిమ్మ కార్డియా నాయకులు తదితరులు.

## పేదల ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం



**డిసెంబర్ 17 మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ ఉప్పల అఖిల్ సమక్షంలో 312 మంది వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి జబ్బులు తగ్గే విధంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. వైద్య శిబిరంలో ఉప్పల వెంకటేష్ ,దశరథ్ నాయుక్ వరిశీలించిగ్రామస్థలకు,వృద్దులకు, యువకులకు,మహిళకు ఉచిత వైద్యశిబిరాన్నివినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ,ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,కడ్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్,జోగు విరయ్య, మాజీ సర్పంచ్ లాలికోట నర్సింహ్మ,కోటేశ్,నరేష్,ప్రశాంత్, హుస్సేన్,కృష్ణ,గోపాల్,జంగయ్య,శంకరయ్య శ్రీశైలం,వగ్గ మహేష్, శేఖర్,తిరుపతి లు పాల్గొన్నారు.

## వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరధిలో వైద్య శిబిరం



**వాజేడు డిసెంబర్ 17 మనవార్త**
వాజేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో ఇంటింటి మలేరియా సర్వే నిర్వర్తించడం జరుగుతుంది.ఏటూరి నాగారం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఫీల్డ్ స్టాఫ్ సిబ్బంది, గ్రామాలలో ఆశా కార్యకర్తలు సంయుక్తంగా ఈనెల 31 వ తారీకు వరకు సర్వే నిర్వహించాలని ఆదేశించడం జరిగింది.జగన్నాథపురం గ్రామంలో వైద్య అధికారి మధుకర్ సర్వేను పర్యవేక్షించడం జరిగింది. అందులో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులను ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోవడం జరిగింది.జగన్నాథపురం గ్రామంలో సోమవారం కొప్పుల ప్రశాంత్ కుమారుడు చనిపోయినందున వారి ఇంటికి వచ్చి ఆరోగ్య సమస్యలు అడిగి రిపోర్ట్స్ ను పరిశీలించడం జరిగింది.రెండుసార్లు పిడ్స్ రావడం జరిగింది అని వైద్యాధికారి తెలియపరిచారు.ఇంట్లో ఉన్న సభ్యులకు బ్లడ్ శాంపిల్ తీయడం జరిగింది.ప్రశాంత్ వాళ్ళ తల్లికి, భార్యకు నీరసంగా ఉన్నందున సెలూన్ బాటిల్ పెట్టడం జరిగింది జరిగింది.ఈ కార్యక్రమం హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరమణ కోటిరెడ్డి, ఏఎన్ఎం సత్య నాగవేణి,అసిస్టెంట్ శేఖర్ లకం,ఆశ కార్యకర్తలు నాగలక్ష్మి నాగమణి,అక్కమ్మ,సరిత పాల్గొనడం జరిగింది.

## రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం



**ములుగు డిసెంబర్ 17 మనవార్త**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ధి ప్రసాదించాలని రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ అంబేద్కర్ కు వినతిపత్రం అందించిన ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీను,ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న, గోవింద్రపేట మండల అధ్యక్షులు నరసింహ నాయక్,ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు మాట్లాడుతూ కొడంగల్ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి,రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలొ బిఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు మోహన్, బుల్లెట్ ఓదెలు, గడ్డమీద భాస్కర్ సురేష్ , అంకుష్ రాజేందర్ ముదిరాజ్,నగేష్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లగచర్ల గిరిజన రైతు పట్ల పోలీసులు తీరును తీవ్రంగా ఖండించిన గిరిజన నాయకులు



**-మలిదశ ఉద్యమకారుడు మరియు రాష్ట్ర నాయకుడు నగేష్ రాథోడ్..**

**హుజూర్ నగర్ నవంబర్ 16 మనవార్త**
బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు లగచర్ల ఘటనపై హుజూర్ హుజూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తూ నిరసన తెలిపే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మలిదశ ఉ ద్యమకారుడు మరియు రాష్ట్ర నాయకులు నగేష్ రాథోడ్ మాట్లాడుతూ ఈరోజు హుజూర్ నగర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందిస్తూ లగచర్ల గిరిజన రైతైన హిర్యా నాయక్ చేతులకు బేడీలను వేసి చంచలగూడ జైలు నుండి ప్రభుత్వ దావఖాన వరకు తీసుకెళ్లడమే కాకుండా అక్కడ వైద్యం అందించేటప్పుడు కూడా రెండు చేతులకు బేడీలు వేయడం నిజంగా అవమానకరమైన చర్య అని ఇది మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని రాజ్యాంగంలో మానవులకు కల్పించబడినటువంటి జీవించే హక్కును హరించేయడమే అని రేవంత్ రెడ్డి అల్లుడి ఫార్మాసిటీ కు భూములను అప్పగించడం కోసం ఇలా మానవ హక్కులను హరిస్తూ పోలీస్ యంత్రాంగం ఒక గిరిజన రైతు పట్ల ఇలా ప్రవర్తించడం నిజంగా ఇది అవమానకరమైనటువంటి చర్య అని రాబోవు రోజుల్లో గిరిజనులు అంతా ఏకమై తగిన గుణపాఠం చెప్పే రోజు కూడా వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీ భవాని దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 17 ( మన వార్తా ప్రతినిధి)**
ఖమ్మంలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని లక్ష్మీ భవాని ఎలుకల దాడికి గురై, సరైన వైద్యం అందక, కాలు, చేయి చచ్చుబడిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. లక్ష్మీ భవాని ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఢిల్లీ నుంచి ఘటన గురించి తెలుసుకుని, విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేశారు. ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థిని హైదరాబాద్ కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఏడాది కాలంగా సంక్షేమ హాస్టళ్లలో సరైన సౌకర్యాలు, మంచి ఆహారం అందక విద్యార్థులు తరచూ అనారోగ్యాల బారిన పడటం.ఆస్పత్రుల పాలవుతున్నా ప్రభుత్వంలో చలనం రావడం లేదని విమర్శించారు. హాస్టళ్లలో వసతుల గురించి ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రశ్నిస్తే.. ప్రభుత్వం ప్రతిష్టకు పోయి నిరుపేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సంక్షేమ హాస్టళ్లలో సరైన మౌళిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

## బిఎస్పి భద్రాచలం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జిగా జనగాం కేశవరావు నియామకం




**-సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో సోషల్ మీడియా ప్రస్తుతం ఛాంపియన్ గా ఉంది...**
**-సోషల్ మీడియా ద్వారా బహుజన వాదం భద్రాద్రి గడ్డ మొత్తం వ్యాప్తి చేస్తాం...**
**-బహుజన రాజ్యాధికారం దిశగా రాజకీయాలను అభివృద్ధి చేస్తాం...**
**-బహుజన సమాజ్ పార్టీ ( బిఎస్పి ) నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ జనగాం కేశవరావు...**


**వాజేడు డిసెంబర్ 17 మనవార్త**
భద్రాచలం పట్టణ కేంద్రంలోనీ బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గం సాయి సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కొండ చరన్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జిగా వాజేడు మండలం గణపురం గ్రామానికి చెందిన జనగాం కేశవరావు గారిని అధికారికంగా పార్టీ నియమించడం జరిగిందని తెలిపారు.బహుజన జాతి అభివృద్ధి కోసం అనగారిన వర్గాల ప్రజలకు రాజకీయ అధికారం సాధన కోసం జరిగే ఉద్యమానికి కేశవరావు గారు సోషల్ మీడియా ద్వారా చేసి కృషి ఎంతో దోహదపడుతుందని అన్నారు.జనగాం కేశవరావు మాట్లాడుతూ సమాజంలోని ప్రజలకు సమాచారం అందించడంలో సోషల్ మీడియా ఛాంపియన్ గా ఉందని అన్నారు.ప్రస్తుతం పని చేయడం ఎంత ముఖ్యమో ఆ చేసిన పనిని ప్రజల కు చేరవ చేయడం ప్రచారం చేయడం అనేది కూడా అంతే ముఖ్యమని అన్నారు.బహుజనుల ప్రయోజనం కోసం జరిగే ప్రతి పని ప్రజల వద్దకు చేరాలని కృషి చేస్తా అన్నారు ప్రస్తుత రాజకీయ పార్టీల విధానాలు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉన్నాయనీ ప్రజావ్యతిరేక విధానాలే మంచి విధానాలన్నట్లు గొప్పలుగా ప్రచారం చేసుకుంటున్నారు. కాబట్టి ప్రజా శ్రేయస్సు అయినటువంటి ప్రజాభివృద్ధిని కోరుకునేటువంటి బహుజన విధానం బహుజన వాదం న్యాయమైన వాధం అని కచ్చితంగా ప్రజల్లో వెళ్ళవలసిన అవసరం ఉందని అన్నారు సోషల్ మీడియా ద్వారా బహుజన వాదం భద్రాద్రి గడ్డ మొత్తం వ్యాప్తి చేస్తాం అని అన్నారు. బహుజన రాజ్యాధికారం దిశగా రాజకీయాలను అభివృద్ధి చేస్తాం అన్ని అన్నారు భవిష్యత్తులో అన్ని మండలాలకు సోషల్ మీడియా బాధ్యులను నియమిస్తామని తెలిపారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సిఐటి యుఆధ్వర్యంలో ధర్నా



**వేములవాడ డిసెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు 10000, రూపాయలు ఇవ్వాలని కోరుతూ. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెను చార్జీలు పెండింగ్ లో ఉన్నాయి. నెలలు తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసే ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారు. దీంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో చేసిన వాటికి బిల్లులు రాలేదు, పైగా రాగి జావా పోయాలి. బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా, కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరుతున్నాము.డిమాండ్లు.ఎండింగ్లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి, ప్రభుత్వమే కోడిగుడ్లు నేరుగా అందించాలి.పెరిగిన ధరలకు అనుగుణంగా పిల్లలకిచ్చే మెను చార్జీలు పెంచాలి. తక్షణమే పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి. ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 10000 రూపాయలు అమలు చేయాలి. ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి, అవసరమైన గ్యాస్ను సరిపరి చేయాలి. ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. మధ్యాహ్న భోజనం నిర్వహణను అక్షయపాత్రలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు.ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు కల్పించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురీజల శ్రీధర్, సిఐటియు జిల్లా నాయకులు రాజశేఖర్, కెవిపిఎస్ నాయకులు ఎర్రవెల్లి నాగరాజు, డివైఎఫ్ఐ నాయకులు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లార ప్రశాంత్,మధ్యాహ్న భోజన మండల అధ్యక్షురాలు బాలమణి, మ్యకళ కవిత, గడప సంధ్య, మాసం రజిత, పులి వసంత, మాట్ల దేవేంద్ర తదితర మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత చల్మెడపై ఆది అనుచరుల ఫైర్



**-అమావాస్య, పౌర్ణమికి వచ్చే చల్మెడకు 'ఆది'ని విమర్శించే హక్కు లేదు...**
**-రాకేష్ రెడ్డి చెల్లని రూపాయి.. నీ స్థాయి ఎంది..**
**-బిఆర్ఎస్ చేసిన పదేళ్ల పాపాలు తొలగి పోవాలని శాంతి హోమం చేయాలి..**

**వేములవాడ డిసెంబర్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఫోటోలకు ఫోజులు ఇచ్చేది మీరే...మీ నాయకుడు కేటీఆర్ ట్విట్టర్ టిల్లు, ఫోటోలకు ఫోజులు ఇచ్చి, హీరోయిన్లకు ముద్దులు ఇస్తాడు.మీరు, మీ నాయకులు 24గంటలు ఫామ్ హౌస్ ల్లో ఉంటే.18 గంటలు ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి మా ఆది శీనన్న ఎన్నికల్లో ఓటమి చెందిన 24గంటల్లోపే వేములవాడ వదిలి వెళ్ళిన చల్మెడ.24గంటలు ప్రజల మధ్యలో ఉండే మా ఆది శీనన్నను విమర్శించడం చాలా విడ్డూరంగా ఉంది.ప్రపంచంలో ఎక్కడైనా 32వేలకు ప్లేట్ భోజనం ఉంటదా.నియోజకవర్గ ప్రజలరా గమనించండి.బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టండి.బి.ఆర్.ఎస్ నాయకుల్లారా ఇప్పటికైనా కళ్లు తెరవండి.అర్థంపర్థం లేని ఆరోపణలు మానుకోండి.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల్ల భావిస్తూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న ఆది సినన్నకు అండగా నిలవండి.అనవసర ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.వరంగల్ చెల్లని రూపాయి.వేములవాడలో ఎలా చెల్లుతుంది.రాకేష్ రెడ్డి, నీ స్థాయి ని మరిచి మంత్రి పై విమర్శలు చేయడం మానుకోవాలి.అసలు మీ పదేళ్ల బి ఆర్ ఎస్ విధ్వంస పాలనపై శాంతి హోమం చేయాలని అన్నారు.గత పదేళ్లుగా కోడెలను సొసైటీ ల పేరుపై ఇచ్చి అన్యక్రాతం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.తెలంగాణ వచ్చిన ఏపీ గోశాల ఫెడరేషన్ పేరుతో వేలాది గోడలను చేసింది టిఆర్ఎస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సొసైటీల పేరుతో ఉన్న దాన్ని రద్దుచేసి కేవలం రైతుల పేరుపై కోడేలు ఇస్తున్నామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ, బ్లాక్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, పిల్లి కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, మార్కెట్ కమిటీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బింగి మహేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాత నవీన్, కౌన్సిలర్లు ఇప్పపులా అజయ్ నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధం..



**జమ్మికుంట, డిసెంబర్ 17( మన వార్త ప్రతినిధి):**
గ్రామ పంచాయితీ ఎన్నికల నిమిత్తం పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సిద్ధం చేసినట్లు మండల పరిషత్ అధికారి భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.జమ్మికుంట మండలం లోని 20 గ్రామ పంచాయితీ లలో 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల నిమిత్తం అన్ని గ్రామ పంచాయితీల తుది పోలింగ్ కేంద్రాల జాబితాను సిద్ధం చేసి అన్ని గ్రామ పంచాయితీల లో మరియు మండల పరిషత్ కార్యాలయంలో ప్రకటించినట్లు ఎంపిడిఓ తెలిపారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని విమర్శించే స్థాయి చెల్మెడకు లేదు

-డిసిసి జిల్లా సెక్రటరీ బాలసాని శ్రీనివాస్ గౌడ్..



**వేములవాడ, డిసెంబర్ 17, ( మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్)**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని విమర్శించే స్థాయి బీఆరెస్ నేత చెల్మెడ నర్సింహారావుకు లేదని బాలుసాని శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రెస్ మీట్ ల పేరుతో కరీంనగర్ నుండి ఆగమేఘాల మీద వచ్చి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆడి పోసుకున్న చల్మెడ తీరు చుస్తే చింత చచ్చినా పులుపు చావలేదు" అన్న చందంగా ఉందన్నారు.రాజన్న సొమ్మును మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి ఎన్నికలకు ఎత్తుకుపోవాలని చూసిన తీరును,మాజీ ఎంఎల్ఏ చెన్నమనేని రమేష్ రావుపై హైకోర్ట్ తీర్పు, రాజన్నకు ఏటా వంద కోట్లు, రాజన్న జిల్లాలో కేటీఆర్ ఇలాఖాలో రెండు వందల ఎకరాల భూఆక్రమణలు, చల్మెడ గారూ!నిజాయితీగా నోరు విప్పాలన్నారు. చల్మెడ ప్రెస్ మీట్ చూస్తుంటే పచ్చ కామర్లోడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందనే నానుడి స్పష్టమైందన్నారు.దొంగే దొంగ దొంగ అన్నట్లుగా వుందని నియోజక వర్గం ముక్కున వేలేసుకుంటుందని ఎద్దేవా చేశారు.చల్మెడకు ప్రెస్ మీట్ లో మీదున్న శ్రద్ధ విషయ పరిజ్ఞానం మీద లేదన్నది నగ్న సత్యమని అభిప్రాయపడ్డారు.అధికారంలో వున్నపుడు విస్మరించడం, అధికారం కొల్పోయాక విమర్శించడం గులాబీ నాయకులకు ఆనవాయితీగా మారిందన్నారు. అధికారంలో ఉన్నపుడు కవులు, కళాకారులు, ఉద్యమ కారులను ఈసడించుకున్న గులాబీ గ్యాంగ్ అధికారం దూరం అవ్వగానే కవులను, కళాకారులను,సంస్కృతి, సాంప్రదాయాలను ఎత్తుకోవడం, హత్తుకోవడం,మొత్తుకోవడం గులాబీ గ్యాంగ్ గారడీ విద్యలకు నిదర్శనం అన్నారు. అరచేతిని అడ్డు పెట్టి సూర్య కాంతిని ఆపలేరని, అలాగే "అడ్డగోలు అరుపులతో, ఆరోపణలతో ఆది శ్రీనివాస్ ప్రాభవాన్ని ఆపలేరన్నది అంతే సత్యమన్నారు.చల్మెడ ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా నా ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్నా ఇందిరమ్మ కమిటీ సభ్యులు10వ వార్డ్ లో మైనార్టీ

## వైస్ ప్రెసిడెంట్ యువ నాయకుడు ముక్తధర్



**డిసెంబర్ 17 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని హైదర్ పుర కాలనీ పదవ వార్డులో ప్రజా పాలన ప్రభుత్వంలోరాష్ట్రముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారి ఇళ్ల స్థలాలను ఆఫీసర్లతో 10వ వార్డ్ లో పాల్గొన్న మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ముక్తాధర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంద్రమ్మ ఇండ్లలో అర్హులేనా ప్రతి పేదవాడికి పథకాలు అమలు అయ్యేటట్టు కాంగ్రెస్ ప్రభుత్వం స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అందులో భాగంగానే ఈరోజు 10వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగానిరుపేద కుటుంబాలకు అర్హత ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ముక్తదర్ తోపాటు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### యు ఎస్ ఎ లోని టెక్సాస్ ఏ మరియు ఎం యూనివర్సిటీ, శాన్ ఆంటోనియో తోహాకిట్స్

## వరంగల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం



**హసన్ పర్తి డిసెంబర్ 17(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):**ఎం.ఓ.యూ ఈ ఒప్పందంహాకిట్స్ డబ్ల్యూ క్యాంపస్ లోనిహాఅడ్మినిస్ట్రేటివ్ కమిటీహాహాల్‌లోహాహావిద్యార్థులకు ఇన్‌స్టిట్యూట్ నుండి శిక్షణ,హానూతనహా పరిశోధనలకు, వ్యవస్థాపకత,హా పరిశ్రమ నిర్మాణ నైపుణ్య, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించే సాంకేతిక విద్యహావంటి పలు సేవలనుహాఅభివృద్ధికి తోడ్పడుతుంది అనిహాడాక్టర్ విజయ్ గొల్లహాటెక్సాస్ ఏ మరియు ఎం యూనివర్శిటీ శాన్ ఆంటోనియో లో రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డిహా సంయుక్తంగా ప్రకటించారు.వరంగల్ లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ కిట్స్–వరంగల్ స్టూడెంట్ స్కాలర్‌షిప్ లు, ఫ్యాకల్టీ ఎక్స్‌పర్ట్ టాక్ ఆన్‌లైన్, స్టూడెంట్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ లు,హాసహకారం, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు ఆన్‌లైన్, టీచింగ్ సెమిస్టర్ కోర్సు ఆన్‌లైన్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు,హాద్వారా టీ మరియు ఆర్ లో ఒక సెమిస్టర్,హారీసెర్చ్ పై దృష్టి సాదించడానికిహా యు ఎస్ ఎ టెక్సాస్ రాష్ట్రంలోని టెక్సాస్ యూనివర్శిటీ శాన్ ఆంటోనియోహాఒక అంతర్జాతీయ అమెరికన్ విశ్వ విద్యాలయం తో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) కుదుర్చుకుందిహాఅనిహాడాక్టర్ విజయ్ గొల్లహాటెక్సాస్ ఏ మరియు ఎం యూనివర్శిటీ శాన్ ఆంటోనియో లో రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్హాతెలిపారు.ఈ సందర్భంగా టెక్సాస్ ఏ మరియు ఎం యూనివర్శిటీ–శాన్ ఆంటోనియో డీన్ డాక్టర్ లియు, శాన్ ఆంటోనియోహావారితోహా ఎం.ఓ.యూ కుదుర్చుకున్న నందు కు గాను ప్రిన్సిపాల్ ను అధ్యాపకులను అభినందించారు.కిట్స్ డబ్ల్యుహాప్రిన్సిపాల్ ప్రొ.కె. అశోక రెడ్డి, టెక్సాస్ యూనివర్సిటీ, శాన్ ఆంటోనియో తోహాచొరవ కోసం మరియు ఒక అవగాహనా ఒప్పందాన్ని మార్చుకున్నందుకు తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. స్టార్టప్ లను నిర్మించేందుకు అధునాతన వినూత్న సాంకేతికతల పై శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తాం. మరియు వారు యువ వర్ధమాన ఇంజనీర్ల ప్రయోజనం కోసం అతిథి ఉపన్యాసాలు, విద్యార్థుల ప్రాజెక్ట్ లు, ఆవిష్కరణలను రూపొందించారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులుకు ఘనంగా సన్మానం



**గంభీరావుపేట డిసెంబర్ 17 నవార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన యువ కిరీటాలు నరాని శ్రీకాంత్, యాడవరపు మధు, తల్లిదండ్రుల కలలు సహకారం చేసినటువంటి ఇద్దరు యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందుకు మంగళవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో యువకులను ఘనంగా సన్మానించారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ యువత కష్టపడి చదువుకొని ప్రతి ఒక తల్లిదండ్రుల యొక్క కలలను సహకారం చేసే విధంగా ముందుకు వెళ్లి అన్ని రంగాల్లో ఉద్యోగాలు సాధించి స్ఫూర్తిదాయకంగా మారాలని యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్ ,సీనియర్ నాయకులు రాజు గౌడ్, సత్యనారాయణ, నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, రాజిరెడ్డి, మెట్టు శ్రీనివాస్, కాట నరేష్, తో పటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## స్వల్పంగా తగ్గిన పత్తి ధర..

**జమ్మికుంట, డిసెంబర్ 17( మన వార్త):**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది.మార్కెట్ యార్డుకు 21 వాహనాలలో 169 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకొని రాగా గరిష్ట ధర రూ.7150, కనిష్ట ధర రూ .6600 పలికింది. 05 క్వింటాల బస్తాల పత్తిని విక్రయానికి రాగా గరిష్ఠ ధర రూ.6500, కనిష్ఠ ధర రూ. 6000 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను మార్కెట్ కార్యదర్శి మల్లేశం పర్యవేక్షించారు. తేమ లేకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.

## అప్పల్లో గాలి శీను ఇప్పుడు బచ్చల మల్లి

## పదేళ్లు గుర్తుండిపోయే క్యారెక్టర్ అల్లరి నరేశ్




అల్లరి నరేశ్ కెరీర్‌లో తొలిసారి రస్టిక్ లుక్‌లో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమయ్యారు. అల్లరి నరేశ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి' డిసెంబరు 20న థియేటర్లలోకి రాబోతోంది.సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా.. అల్లరి నరేశ్ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటించింది. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు.బచ్చలమల్లి మూవీ రిలీజ్ ముంగిట విలేకరులతో అల్లరి నరేశ్ మాట్లాడారు.బచ్చలమల్లి కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిందేంటి.డైరెక్టర్ సుబ్బు కథ చెప్పినప్పుడు సింగల్ సిట్టింగ్ లోనే ఇది ఓకే అయింది. కథ అంత అద్భుతంగా ఉంది. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో చాలా వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్ ఇది. ఇందులో హాస్యం తప్ప అన్ని వేరియేషన్స్ వున్నాయి. నాంది తర్వాత డిఫరెంట్ సినిమాలని చేద్దామనుకున్నాను. అలా మంచి కంటెంట్ సినిమాల కోసం చూస్తున్న టైం లో ఈ సినిమా వచ్చింది.క్యారెక్టర్ ఇంపాక్ట్ ఎలా ఉంటుంది.గమ్యంలో గాలి శీను ఎలా గుర్తుండిపోయాడో బచ్చల మల్లి కూడా ఓ పదేళ్ళ పాటు అలా గుర్తుండిపోతాడు. క్యారెక్టర్ ఇంపాక్ట్ అలా ఉంటుంది. నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి ఈ సినిమాలో కొత్తగా ట్రై చేశాను.మీకు మోస్ట్ ఛాలెంజింగ్ పార్ట్ ఈ సినిమాలో ఉందా.మా డైరెక్టర్ నడకలో కూడా ఒక మూర?త్వం చూపించాలి అని అడిగారు. కాస్త కొత్తగా ఏడవండి అని చెప్పేవారు( నవ్వుతూ). ప్రతిదీ కొత్తగా చేయాలనే ఉద్దేశంతో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. నా గత సినిమాల బాడీ లాంగ్వేజ్ ఎక్కడ కూడా కనిపించకూడదని చాలా జాగ్రత్తగా పడ్డారు. ఈ సినిమా చూసిన ఐదు నిమిషాల తర్వాత అల్లరి నరేశ్‌ను మర్చిపోయి బచ్చల మల్లినే చూస్తారు.లుక్ విషయంలో ఏ జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ కథ 90లో జరుగుతుంది. బచ్చల మల్లి చాలా రెస్టిక్ క్యారెక్టర్. తను ట్రాక్టర్ నడుపుతుంటాడు. తన బాడీ గురించి ఎక్కువ కేర్ తీసుకునే పర్సన్ కాదు. అలాంటి లుక్‌ని తీసుకురావడం కోసం హెయిర్‌కి కాస్త రెడ్డిష్ కలర్ ట్రై చేశాం.ఇందులో హీరోకి మూర?త్వం ఎక్కువ ఉంటుంది కదా.మరి దీనికి సంబంధించిన బ్యాక్ స్టోరీ ఏమైనా ఉంటుందా.ఫాదర్ అండ్ సన్, మదర్ అండ్ సన్ ఎమోషన్ ఉంటుంది. నన్ను వద్దనుకుంటే నాకు ఎవరు వద్దు అనుకునే క్యారెక్టర్. ఒక క్యారెక్టర్‌తో డిస్కనెక్ట్ అయితే ఇంకా చాప్టర్‌ని క్లోజ్ చేసే క్యారెక్టర్. ఇందులో యాక్షన్ కూడా కథకి తగ్గట్టుగానే ఉంటుంది.ఇందులో లవ్ స్టోరీకి ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది.బచ్చల మల్లి జీవితంలోకి కావేరి అనే అమ్మాయి ఎంటర్ అయిన తర్వాత ఆ అమ్మాయి కోసం మారతాడు. ఆ మారే క్రమంలో తాను చేసిన పాత తప్పులన్నీ ఎదురవుతుంటాయి. ఫైనల్‌గా తన ఏ వైపు టర్న్ తీసుకున్నాడు? అనేది ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. అమృత అయ్యర్ చాలా షటిల్‌గా పెర్ఫార్మ్ చేసింది. తన క్యారెక్టర్ కి మంచి పేరొస్తుంది. ఇందులో రావు రమేష్, అచ్యుత్ కుమార్, వైవాహర్ష, హరితేజ, రోహిణి క్యారెక్టర్స్ కథలో చాలా కీలకం.